
MRR 69 TV
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 37 | మంగళవారం 10 ఫిబ్రవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-

## ఏపీకి నిధులు రాబట్టడంపై సీఎం చంద్రబాబు

# ప్రత్యేక దృష్టి


**తాడిపత్రి నుంచి ముంబై పోర్టుకు అరటి ఎగుమతులకు 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించండి**


**హైదరాబాద్ శ్రీశైలం మార్కాపురం కొత్త రైల్వే లైన్ ద్వారా మంజూరు చేయాలి**

**ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేసిన సీఎం చంద్రబాబు**

**(అంకుశం, ఢిల్లీ, ఫిబ్రవరి 10):**

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ ప్రాజెక్టుల కోసం నిధులు రాబట్టడమే లక్ష్యం సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీలో బిజీబిజీగా గడిపారు. ఇందులో భాగంగానే మంగళవారం ఆయన కేంద్ర మంత్రులు అమిత్ షా, సీఆర్ పాటిల్, నిర్మలా సీతారమన్, శివరాజ్ సింగ్ చౌహన్, అశ్వినీ వైష్ణవ్ తదితరులతో ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్ర అభివృద్ధికి సహకరించడంతో పాటు ప్రత్యేక నిధులు కేటాయించాలని వారికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయి ఏపీలోని వివిధ సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు, ఆర్థిక సాయంపై విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి స్టాప్ వర్క్ ఆర్డర్ శాశ్వతంగా ఎత్తివేసేలా నిర్ణయం తీసుకోవాలి. - మిగతా2లో









## అద్భుతాలు సృష్టించిన బీసీ విద్యార్థులు

బీసీ గురుకులాల్లో బీసీ సంక్షేమ శాఖ వినూత్న కార్యక్రమం

ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలతో అద్భుతాలు సష్టిస్తున్న విద్యార్థులు

ప్లాస్టిక్ రహితంగా గురుకులాలు

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత




## ముస్లిం ఉద్యోగులకు రంజాన్ కోసం

# గంట ముందస్తు అనుమతి

**రంజాన్ రోజుల్లో ప్రార్థనల కోసం వెసులుబాటు**

**ఫిబ్రవరి 18 నుంచి మార్చి 19 వ తేదీ వరకు అమలు.. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్**

**(అంకుశం, అమరావతి, ఫిబ్రవరి 10):**

రంజాన్ పవిత్ర మాసంలో వివిధ శాఖల్లో పని చేస్తున్న ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట ముందుగానే ప్రార్థనల నిమిత్తం బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించే ముస్లిం ఉద్యోగులందరికీ ఇది వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల విభాగ అధిపతులకు, జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా మార్గదర్శకాలు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులలో తప్ప, రంజాన్ మాసంలో ఒక గంట ముందుగా ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులు మతపరమైన ఆచారాలు




నిర్వహించుకోవడానికి బయటకు వెళ్లేందుకు అనుమతించే నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# పదవుల పండుగ!

- ముున్సిపల్ ఎన్నికల తర్వాత పదవులు...
- ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులను భర్తీతో పాటు క్యాబినెట్ విస్తరణ
- ఎన్నికలకు ముందు ఆ తర్వాత నేతలకు ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి పదవులతో పాటు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టాలని భావిస్తున్నారట
- క్యాబినెట్‌లో మిగిలిన రెండు మంత్రి పదవులతో పాటు పలు కీలకమైన కార్పొరేషన్ పదవులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు



హైదరాబాద్

మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులను భర్తీతో పాటు క్యాబినెట్ విస్తరణ చేయనున్నారా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఎన్నికలకు ముందు ఆ తర్వాత నేతలకు ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి పదవులతో పాటు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టాలని భావిస్తున్నారట. అయితే కొందరు తమకు పదవులు ఇవ్వకపోతే ఊరుకునేది లేదని అల్టిమేటం జారీ చేస్తున్నారట. ఇంకొందరు అయితే తమకు పదవులు ఇవ్వకపోయినా సరే, కానీ వేరే పార్టీ నుంచి వచ్చిన వలస నేతలకు పోస్టులు ఇవ్వొద్దని అగ్రనేతలకు తేల్చి చెబుతున్నారట. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కాంగ్రెస్ పార్టీలో పదవుల జాతర స్టార్ట్ కానుందట. క్యాబినెట్‌లో మిగిలిన రెండు మంత్రి పదవులతో పాటు పలు కీలకమైన కార్పొరేషన్ పదవులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోందట. మరోవైపు కులసంఘాల కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీపై కూడా - మిగతా3లో

## రేపట్టి నుంచి ఏపీ బడ్జెట్ సమావేశాలు

**అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కార్యదర్శులతో సమావేశమైన స్పీకర్**

**అవసరమైన భద్రత కల్పించాలని ఆదేశాలు**

**(అంకుశం, అమరావతి, ఫిబ్రవరి 10):**

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం నుండి జరగనున్న దృష్ట్యా మంగళవారం ఎపి అసెంబ్లీ కమిటీ హాల్లో రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో వివిధ శాఖల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ప్రధానంగా అసెంబ్లీ సమావేశాల్లో సభ్యులు అడిగే ప్రశ్నలకు సంబంధిత శాఖల అధికారులు సకాలంలో సమాధానాలు పంపాలని అధికారులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు కోరారు. వచ్చే వర్షాకాల సమావేశాలను నేషనల్ ఇవిధాన్ కింద డిజిటల్ విధానంలో సభ నిర్వహణకు కషి జరుగుతోందని చెప్పారు. ఇంకా ఈసమావేశంలో సమావేశాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు అందుకు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయం సహకారం అందించాలన్నారు. ఈసమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్,ఉప శాసన సభాపతి కె.రఘు రామకష్ణ రాజు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్ మీ.ప్రసన్న కుమార్, ప్రత్యేక ప్రధాన





కార్యదర్శులు కష్ణ బాబు, ఎస్ ఎస్ రావత్,ఆర్పి సిసోడియా,ఎక్స్ అఫిషియో స్పెషల్ సిఎస్ బి.రాజశేఖర్, పలువురు ముఖ్య కార్యదర్శు, కార్యదర్శులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సామాన్య భక్తులకు మొదట ప్రాధాన్యత

## శివరాత్రి సందర్భంగా శ్రీశైలంలో ఏర్పాట్లపై మంత్రి ఆనం సమీక్ష





**(అంకుశం, అమరావతి : ఫిబ్రవరి 10):** రాష్ట్ర వ్యాప్తంగా రానున్న మహా శివరాత్రి పర్వదినాన్ని దష్టిలో పెట్టుకుని శ్రీశైలం సహా వివిధ శైవ క్షేత్రాల్లో భక్తుల రద్దీ, వసతులు, ఏర్పాట్లపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శైవ క్షేత్రాలతో పాటు శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానం, శ్రీకాళహస్తి, కోటప్పకొండ వంటి ప్రధాన ఆలయాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన ఆలయాల్లో భక్తుల రద్దీ, సౌకర్యాలపై మంత్రి ఆనం సమగ్రంగా రివ్యూ చేశారు. దేవాదాయ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం తీసుకోవాల్సిన చర్యలు, కల్పించాల్సిన సౌకర్యాలపై వీడియో కాన్ఫరెన్స్‌లో పలు సలహాలు, సూచనలు చేశారు. మహా శివరాత్రి నాటికి అన్ని శైవ క్షేత్రాల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున పటిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనం అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ, పోలీస్ శాఖ, జిల్లా కలెక్టర్లు పూర్తి సమన్వయంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాట్లు, వసతులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు త్వరితగతిన దర్శనం పూర్తయ్యేలా, వసతి సదుపాయాలు సకాలంలో లభించేలా కార్యచరణ అమలు చేయాలని దేవాదాయ శాఖ అధికారులకు మంత్రి ఆదేశించారు. దీక్షలు, మాలధారణలతో ఎంతో కష్టపడి ఆలయాలకు వచ్చే భక్తులను అగౌరవపరిచేలా లేదా ఇబ్బందులకు గురిచేసేలా ఎవరూ వ్యవహరించకూడదని స్పష్టం చేశారు. రోజురోజుకూ ఆలయాల్లో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, మహా శివరాత్రి వంటి కీలక సందర్భాల్లో అన్ని విభాగాలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆనం పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో దేవాదాయ శాఖ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. భక్తులకు గౌరవ మర్యాదల విషయం లో, సౌకర్యవంతమైన దర్శనం ఏర్పాట విషయంలో రాజిపడే ప్రసక్తి లేదని మంత్రి ఆనం స్పష్టం చేశారు. అలాగే ఆలయ ఆచార వ్యవహారాల్లో అధికారులు జోక్యం చేసుకోరాదని, పారిశుధ్య పనులు నిరంతరం చేపట్టి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, భక్తులకు అవసరమైన పాలు, బిస్కెట్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే ఇప్పటికే దేవాదాయ శాఖ కమిషనర్ జారీ చేసిన ్కలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ హరి జవహర్ లాల్, దేవాదాయ శాఖ కమీషనర్ కే.రామచంద్ర మోహన్, రిజినల్ జాయింట్ కమీషనర్లు, డిప్యూటీ కమిషనర్ లు జిల్లా మరియు దేవాదాయ శాఖ అధికారులు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రధాన శైవ క్షేత్రలలో ఉన్న కార్యనిర్వాహణాధికారులు పాల్గొన్నారు.

# అవిశ్వాసం తేలేదాకా కుర్చీ ఎక్కను..


ఢిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. అవిశ్వాస తీర్మానంపై స్పష్టత వచ్చే వచ్చే వరకు లోక్‌సభకు రాకూడదని నిర్ణయం తీసుకున్నారు. మార్చి 9న అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగనుంది. లోక్‌సభ సమావేశాలు ప్రారంభం నుంచి స్పీకర్ ఓంబిర్లా సభ నిర్వహణలో పక్షపాతం చూపిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. లోక్‌సభలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. తనపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగి, పరిష్కారం లభించేంత వరకు స్పీకర్ స్థానంలో కూర్చోకూడదని ఓం బిర్లా సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇది తన నైతిక బాధ్యత అని, స్పీకర్ స్థానంపై సందేహాలు వ్యక్తమైనప్పుడు తక్షణం చర్చ జరగాలనే సందేశం ఇవ్వడానికే ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నట్లు లోక్‌సభ సచివాలయ వర్గాలు వెల్లడించాయి. మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ



సహా ఇతర విపక్షాలు ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చాయి. స్పీకర్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని, ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, ఇటీవల 8 మంది ఎంపీలను సస్పెండ్ చేశారని ఆరోపిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(ఎ) కింద ఈ నోటీసును సమర్పించాయి. దీనిపై సుమారు 120 మంది విపక్ష ఎంపీలు సంతకాలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. తన అభిప్రాయాన్ని మంగళవారం వివిధ పార్టీల నేతలకు, ప్రతిపక్ష నాయకులకు కూడా తెలియజేశారు. ప్రభుత్వం గానీ, ప్రతిపక్షాలు గానీ కోరినా తాను తన నిర్ణయాన్ని మార్చుకోబోనని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ అవిశ్వాస తీర్మానంపై చర్చ బడ్జెట్ సమావేశాల రెండో భాగం తొలి రోజైన మార్చి 9న జరిగే అవకాశం ఉంది. అప్పటివరకు ఓం బిర్లా స్పీకర్ సీటుకు దూరంగా ఉండనున్నారు. పార్లమెంటరీ చరిత్రలో స్పీకర్‌పై పెట్టిన అవిశ్వాసం ఎప్పుడూ నెగ్గనప్పటికీ, తాజా పరిణామంతో బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.

# నా పుస్తకం స్టేటస్ ఇదే

మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె పుస్తకం ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీపై రాజకీయపరమైన, న్యాయపరమైన దుమారం రేగుతోంది. పార్లమెంటు సమావేశాల్లోనూ ఈ పుస్తకమే హాట్ టాపిక్‌గా మారింది. ఆ బుక్ ఇంకా ప్రచురితం కాలేదని కేంద్ర ప్రభుత్వం వాదిస్తుండగా, పుస్తకం ఇప్పటికే ప్రచురితమైందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అంటున్నారు. మార్కెట్లో ఆ పుస్తకాన్ని అమ్ముతున్నారని మంగళవారం ఉదయం ఆయన వ్యాఖ్యానించారు. ఈ గందరగోళం నేపథ్యంలో ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తక రచయిత, మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె స్పందించారు. 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదు. అది ప్రీ ఆర్డర్ దశలోనే ఉంది. ప్రచురితం అయిన బుక్, ప్రీ ఆర్డర్ దశలో ఉన్న బుక్ ఒకటి కావు' అంటూ ఎక్స్ వేదికగా పెంగ్విన్ ర్యాండమ్ హౌజ్ ఇండియా విడుదల చేసిన ప్రకటనను ఆయన రీపోస్ట్ చేశారు. "నా పుస్తకం ప్రస్తుత స్టేటస్ ఇదే" అని ఈ రీపోస్ట్‌లో ఎంఎం నరవణె కామెంట్ పెట్టారు. దీంతో ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని తేటతెల్లమైంది.





### 24 గంటల్లో రెండోసారి పెంగ్విన్ వివరణ

ఎంఎం నరవణె లేదా పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్‌లలో ఎవరో ఒకరు అబద్ధం చెబుతున్నారని మంగళవారం ఉదయం రాహుల్ గాంధీ అన్నారు. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకాన్ని మార్కెట్లో అమ్ముతున్నారని ఆయన తెలిపారు. దీనికి స్పందనగా, మంగళవారం మళ్లీ పెంగ్విన్ వివరణను విడుదల చేసింది. ఆ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని, అది మార్కెట్‌లో అందుబాటులో లేదని పునరుద్ఘాటించింది. ప్రీ ఆర్డర్ పుస్తకాలు, పబ్లిష్ అయిన పుస్తకాలు ఒకటి కావని తేల్చి చెప్పింది. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ప్రీ ఆర్డర్ దశలోనే ఉందని పెంగ్విన్ స్పష్టం చేసింది. అధికారికంగా విడుదల చేసి, రిటైల్ వేదికల్లో విక్రయానికి సిద్ధంగా ఉంచిన పుస్తకాలను మాత్రమే ప్రచురితమైన వాటిగా పరిగణిస్తారని వెల్లడించింది. ప్రీ ఆర్డర్ అనేది ప్రామాణికమైన పబ్లిషింగ్ పద్ధతి అని, రీడర్లు, రీటైలర్ల నుంచి అడ్వాన్స్ ఆర్డర్లను పొందేందుకు ఈ పద్ధతిని వినియోగిస్తామని పేర్కొంది. పెంగ్విన్ ఈ అంశంపై వివరణను విడుదల చేయడం గత 24 గంటల్లో ఇది రెండోసారి.

### ఈ పుస్తకాన్ని సర్క్యులేట్ చేస్తే కాపీరైట్ ఉల్లంఘన

ఈ అంశంపై సోమవారం రాత్రి కూడా పెంగ్విన్ ఓ వివరణను విడుదల చేసింది. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ప్రచురణపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు ఆ పుస్తకాన్ని డిజిటల్ రూపంలో కానీ, ప్రింట్ రూపంలో కానీ తాము ప్రచురించలేదని తెలిపింది. ఆ బుక్‌ను ఎక్కడా తాము విడుదల చేయలేదని తేల్చి చెప్పింది. ఒకవేళ ఎవరైనా ఈ పుస్తకంలోని భాగాలను సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేస్తే కాపీరైట్ ఉల్లంఘనకు పాల్పడిన వారు అవుతారని పేర్కొంది.

### ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు

మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె ప్రచురితం కాని పుస్తకాన్ని సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నారనే ఆరోపణతో ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ప్రచురణకు భారత రక్షణ శాఖ నుంచి అనుమతి లభించలేదని, అదే టైటిల్‌తో కూడిన పుస్తకం కాపీని సోషల్ మీడియాలో ఎవరైనా వ్యాప్తి చేస్తే ఊరుకునేది లేదని ఢిల్లీ పోలీసులు సోమవారం హెచ్చరించారు. ఆ పుస్తకం ప్రచురణ కోసం పబ్లిషింగ్ కంపెనీ పెంగ్విన్ ర్యాండమ్ హౌజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు ఇంకా అధికారిక అనుమతులు మంజూరు కాలేదని తేల్చి చెప్పారు. ఇంకా ప్రచురితం కాని ఆ పుస్తకం పీడీఎఫ్ కాపీలను పలు వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ మార్కెటింగ్ వెబ్‌సైట్లలో ప్రదర్శిస్తున్నారని తాము గుర్తించామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. దీనిపై తమ స్పెషల్ సెల్ కేసును నమోదుచేసుకొని, సమగ్రంగా దర్యాప్తు చేస్తోందన్నారు. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకాన్ని ప్రచురితం కాకముందే ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారా? ఈ తరహా పుస్తకాల ప్రచురణ కోసం ప్రభుత్వ అనుమతులను పొందాలనే నియమాన్ని ఉల్లంఘించారా? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఢిల్లీ పోలీసులు చెప్పారు.

### బుక్ విడుదలైందని 2023లోనే నరవణె ట్వీట్ : రాహుల్ గాంధీ

ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం గురించి తాజాగా మంగళవారం ఉదయం రాహుల్ గాంధీ కీలక కామెంట్స్ చేశారు. తన పుస్తకం అందుబాటులోకి వచ్చిందని, చదివి ఎంజాయ్ చేయాలని కోరుతూ స్వయంగా ఎంఎం నరవణె 2023లో ఒక ట్వీట్ చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారాన్ని చూస్తుంటే పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్, ఎంఎం నరవణెలలో ఎవరో ఒకరు అబద్ధం చెబుతున్నట్లుగా అనిపిస్తోందన్నారు. ఈ ఇద్దరూ నిజం చెప్పే అవకాశమే లేదని రాహుల్ పేర్కొన్నారు. అలాంటప్పుడు ఈ బుక్ అమెజాన్‌లో అందుబాటులో ఉందంటూ, దాన్ని కొనండి అని కోరుతూ గతంలో ఎంఎం నరవణె ఎందుకు ట్వీట్ చేశారని ఆయన ప్రశ్నించారు. తాను పెంగ్విన్ కంటే ఎంఎం నరవణెనే ఎక్కువగా నమ్ముతానని రాహుల్ గాంధీ తెలిపారు. మొత్తం మీద పుస్తకంలో నరవణె రాసిన పలు అంశాలు మోదీ సర్కారును అసౌకర్యానికి గురి చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఈ బుక్‌పై ఎవరు నిజం చెబుతున్నారో మీరే తేల్చాలని మీడియాకు రాహుల్ సూచించారు.

## ఏపీకి నిధులు రాబట్టడంపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

ఈ ఆర్డర్ కారణంగా ప్రాజెక్టు అమలులో అవరోధాలు ఏర్పడుతున్నాయి. పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువల సామర్థ్యం పెంపు కారణంగా పెరిగిన వ్యయాన్ని రీయింబర్స్‌మెంట్ చేయాలి. పోలవరం ప్రాజెక్టు ఫేజ్‌ఐకి ఆర్థిక సహాయం అందించాలి... ఫేజ్‌ఐఐలో భూసేకరణ, పునరావాసం, రక్షణ కట్టలు వంటి పనులు చేపట్టాల్సి ఉంది. వీటికి అదనంగా సుమారు రూ.32,000 కోట్ల నిధులు అవసరం ఉంటుంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా సేంద్రీయ సాగును ప్రొత్సహిస్తున్నామని... ఇప్పటి వరకు 18 లక్షల మంది రైతులు 8 లక్షల హెక్టార్లల్లో సేంద్రీయ సాగుకు మొగ్గు చూపుతూ సమ్మతి తెలిపారని కేంద్ర మంత్రికి తెలిపిన సీఎం చంద్రబాబు. ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి సాగు అభివద్ధి చేయడానికి రూ. 200 కోట్ల మేర సాయం చేయాలని కేంద్రాన్ని కోరిన ముఖ్యమంత్రి. ఎపిలో కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50 వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉందని..అవసరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి సింగ్ చౌహన్ అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి బెంగళూరుచెన్నై హై స్పీడ్ రైల్ కారిడారును తిరుపతిని కనెక్ట్ చేసేలా చూడాలని కేంద్ర మంత్రిని కోరిన సీఎం చందబాబు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరిన సీఎం. తాడిపత్రి నుంచి ముంబై జేఎన్ పీటీ పోర్టుకు అరటి ఎగుమతులకు వీలుగా 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించాలి. ఏపీలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్ పూర్ చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రై ట్ కారిడార్ ఏర్పాటు చేయాలని కోరిన సీఎం. రాయలసీమ సహా గిరిజన ప్రాంతాలను కనెక్టు చేసేలా వివిధ కొత్త రైల్వేమార్గాల ప్రతిపాదనల్ని ఆమోదించాలని విజ్ఞప్తి. హైదరాబాద్ శ్రీశైలం మార్కాపురం కొత్త రైల్వే లైన్ ద్వారా శ్రీశైల పుణ్యక్షేత్రానికి కనెక్టివిటీని పెంచాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

## అద్భుతాలు సృష్టించిన బీసీ విద్యార్థులు

**(అంకుశం, అమరావతి, ఫిబ్రవరి 10):** చదువులోనూ, క్రీడల్లోనూ అత్యుత్తమ ప్రతిభ చూపుతూ, పర్యావరణ పరిరక్షణలోనూ మేము సైతమంటూ భాగస్వాములవ్వడమే కాకుండా ఇంటి ముందు, ఇంటి లోపల వాడి పారేసిన ప్లాస్టిక్, పాత ఇనుము, కలప, వస్త్రాలతో పునర్వినియోగ వస్తువులను తయారు చేసి వావ్ అని నిపించుకుంటున్నారు బీసీ గురుకుల విద్యార్థులు. విద్యార్థులను పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులను చేయడంతో పాటు వారిలో సజనాత్మకతను వెలికితీసే వినూత్న కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ శ్రీకారం చుట్టింది. మహాత్మా జ్యోతి రావు పూలే బీసీ గురుకుల పాఠశాలల్లో లభ్యమయ్యే వ్యర్థాలతో కళాకతులను విద్యార్థులతో తయారు చేసేలా వ్యర్థాల నుంచి సంపద కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలతో కళాకతులు, పునర్వినియోగించుకునేలా వస్తువుల తయారీని ప్రోత్సహిస్తోంది. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన, ఐక్యత, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా వావ్ కార్యక్రమాన్ని రూపొందించింది. రాష్ట్ర వ్యాప్తంగా 109 మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలు ఉన్నాయి. బోధనలో, పరీక్షా ఫలితాల్లో బీసీ గురుకులాలు రాష్ట్రంలోని మిగిలిన ప్రభుత్వ విద్యా సంస్థల్లో కంటే అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నాయి. క్రీడల్లోనూ బీసీ గురుకుల విద్యార్థులు సత్తా చాటుతున్నారు. యోగాలో కూడా బీసీ గురుకుల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై సామాజిక సహ కలిగించడమే కాకుండా వారి సజనాత్మకతను వెలికితీయాలని బీసీ సంక్షేమ శాఖాధికారులు నిర్ణయించారు. అదే సమయంలో గురుకుల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా వ్యర్థాల నుంచి సంపదను వెలికితీసే (వావ్) కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గురుకుల పాఠశాలల్లో ఉండే చిక్కీల రేపర్లు, ప్లాస్టిక్, పాత ఇనుము, కలపతో వివిధ రకాల కళాకతులు, నిచ్చెనలు, కబోర్డులు, బ్యాగ్ లు, ఎండిన పువ్వుల రెక్కలతో ధూప్ స్టిక్స్, పాత దుస్తులతో ఫ్లోర్ మ్యాట్స్ వంటి వస్తువులను తయారు చేస్తున్నారు. వావ్ కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలతో చేసిన వస్తువులు ఆకర్షణీయంగా ఉండడమే కాకుండా పునర్వినియోగించేలా విద్యార్థులు తయారు చేస్తున్నారు. ఇలా ఒక్కో గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రత్యేకమైన వస్తువులు రూపొందించారు. ఎంజేపీ సింహాచలం పాఠశాల విద్యార్థులు ఎగ్ ట్రేస్, పాత బట్టలతో స్టడీ టేబుల్, కుర్చీలు తయారు చేశారు. పెనుకొండ ఎంజేపీ విద్యార్థులు ప్లాస్టిక్ బాటిళ్లు, మెటీరియల్ తో బర్డ్ ఫీడర్, పెద్దాపురం విద్యార్థులు కొబ్బరి వ్యర్థాలతో పెన్ స్టాండ్, కారాడ విద్యార్థులు చిక్కీ రేపర్లతో బ్యాగ్ లు, బాస్కెట్లు, కొత్తవలస విద్యార్థులు ప్లాస్టిక్ బాటిళ్లతో స్వాన్ మోడల్ గార్డెన్, లేపాక్షి విద్యార్థులు ప్లాస్టిక్, ఎలక్ట్రిక్ మెటీరియల్ తో షాండేలియర్ మోడల్ వంటి పునర్వినియోగ వస్తువులు రూపొందించారు. ప్లాస్టిక్ తో పర్యావరణ పరిరక్షణ ప్రమాదంలో పడింది. అదే ప్లాస్టిక్ ను వినియోగించి నీటిని పొదుపు చేసేలా, రైతులకు మేలు చేసేలా నార్పల విద్యార్థులు రూపొందించిన డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్ విశేషంగా ఆకట్టుకుంటోంది. వాడేసి పడేసిన వాటర్ బాటిళ్లను డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్ లో వినియోగించారు. మొక్కల పెంపకం సమయంలో గ్రిల్ ఏర్పాటు చేశారు. ఆ మొక్కకు ఆనుకుని ఓ కర్రకు మూడు వాటర్ బాటిళ్ల అడుగు భాగం తీసేసి, ఒకదానిపై ఒకటి అమర్చారు. ఆ బాటిళ్ల ద్వారా మొక్క మొదలులలో చుక్క చుక్క నీరు పడేలా ఈ సిస్టమ్ ను రూపొందించారు. వాటర్ బాటిళ్లతో తయారు చేసిన డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థతో నీరు ఆదా అవ్వడమే కాకుండా రైతుకు పెట్టుబడి భారం కూడా తగ్గనుందని మంత్రి ఎస్.సవిత వెల్లడించారు.

## లిబియా తీరంలో వలసదారుల పడవ మునక.. 53 మంది మృతి

లిబియా తీరంలో మరో ఘోర ప్రమాదం జరిగింది. వలసదారులు, శరణార్థులతో వెళుతున్న ఒక రబ్బరు బోటు మధ్యధరా సముద్రంలో మునిగిపోవడంతో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) అధికారికంగా ధృవీకరించింది. లిబియాలోని అల్-జావియా నుంచి గురువారం రాత్రి 55 మందితో ఈ బోటు బయలుదేరింది. ప్రయాణం మొదలైన ఆరు గంటల తర్వాత, జువారా తీరానికి సమీపంలో బోటులోకి నీరు చేరి మునిగిపోయింది. ఈ దుర్ఘటనలో నైజీరియాకు చెందిన ఇద్దరు మహిళలు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో ఒకరు తన భర్తను కోల్పోగా, మరొకరు తన ఇద్దరు పిల్లలను కోల్పోయినట్లు కన్నీటిపర్యంతమయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. ఈ ఘటన గత గురువారం జరిగినా, ఐఓఎం సోమవారం దీన్ని వెలుగులోకి తెచ్చింది. 2026లో ఇప్పటివరకు మధ్యధరా సముద్రం దాటే ప్రయత్నంలో దాదాపు 500 మంది మరణించడం లేదా గల్లంతవడం జరిగిందని ఐఓఎం తెలిపింది. ముఖ్యంగా శీతాకాలంలో స్మగ్లర్లు నడిపే పడవలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని, చాలా సంఘటనలు నమోదు కావడం లేదని పేర్కొంది. 2011లో గడాఫీ మరణం తర్వాత లిబియాలో అస్థిరత పెరిగింది. ఆఫ్రికా దేశాల నుంచి యూరప్ కు వెళ్లే వలసదారులకు ఇది ప్రధాన మార్గంగా మారింది. హింస, దోపిడీ, బలవంతపు చాకిరీ వంటి భయానక పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకే ప్రజలు ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలకు సిద్ధపడుతున్నారు. ఈ నేపథ్యంలో, మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను అరికట్టడంతో పాటు, వలసలకు చట్టబద్ధమైన, సురక్షితమైన మార్గాలను ఏర్పాటు చేయాలని ఐఓఎం అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చింది.

## అసోంలో 2.4 లక్షల ఓట్లు తొలగింపు..

అసోంలో 2.4 లక్షల ఓట్లను తొలగిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త ఓటర్ల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. అసోంలో ఎన్నికల సంఘం స్పెషల్ రివిజన్ (ఎస్‌ఆర్) నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని 126 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్‌ఆర్ నిర్వహించి తాజా జాబితా విడుదల చేసింది. దీని ప్రకారం రాష్ట్రంలో మొత్తం 2,49,58,139 మంది ఓటర్లున్నారు. ఇంతకుముందు ఉన్న 2,52,01,624 మంది ఓటర్లలోంచి 2,43,485 మందిని తొలగించింది. తాజా జాబితా ప్రకారం అసోంలో 1,24,82,213 మంది పురుష ఓటర్లు, 1,24,75,583 స్త్రీ ఓటర్లు, 343 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. మొదట ఇంటిగ్రేటెడ్ ఓటర్ల జాబితాను గత ఏడాది డిసెంబర్ 27న ప్రకటించారు. అంతకుముందు నవంబర్ 22 నుంచి

# తోలుబొమ్మలాట కళాకారులను ఆదుకుంటాం

**- ధర్మవరం టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కు కళాకారుల వినతి**





**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 10:** తోలుబొమ్మలాటను వృత్తిగా చేసుకొని జీవనం సాగిస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కళాకారులు విన్నవించారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో తోలుబొమ్మలాట కళాకారులు టిడిపి నాయకులతో కలిసి పరిటాల శ్రీరామ్ ను కలిశారు. కండేగంగాదర్, సిండే శ్రీనివాసులు, కండే రామాంజినేయులు, తులసీరావులు 25వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు, ,చీమల రామాంజి, చీమల సూరిలతో పాటు శ్రీరామ్ ను కలిసి సమస్యలను వివరించారు. అనంతరం ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తోలు బొమ్మలాట కళాకారులు మాట్లాడుతూ... దేశవాప్తంగా తోలుబొమ్మలాట కళకు గుర్తింపు ఉందని.. ఆ కళను నమ్ముకొని అనేక మంది జీవిస్తున్నారన్నారు. అయితే కళాకారుల కుటుంబాలవారు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తోలుబొమ్మలాట వాళ్లకు గతంలో కులం గుర్తింపు లేక ఏ విధమైన జాబితాలో లేక కుల ధ్రువీకరణ పత్రాలు లేక అనేక సమస్యలను ఎదుర్కొన్నామన్నారు. 2008సం నుండి 16సం వత్సరాల పాటు నిర్విరామంగా కృషిచేశామని 2023 మే 20వతేదీన గత రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబరు 08 సీరియల్ నెంబర్ 25గా పరిగణిస్తూ తోలుబొమ్మలాట కళాకారులకు బీసీ(బీ) గా గుర్తిస్తూ వెనుకబడిన జాబితాలోకి చేర్చిందన్నారు. అయితే తెలంగాణ తోలుబొమ్మలాట కళాకారులకు 2020 లో బీసీ(ఏ)గా జాబితాలో చేర్చిందన్నారు. ఇదే విషయాన్ని ఇప్పటి రాష్ట్ర బీసీకమిషన్ చైర్మన్ అంబటి శంకరనారాయణకు తెలియజేశామన్నారు. మన రాష్ట్రంలో కూడా తోలుబొమ్మలాట కళాకారులను తెలంగాణలో మాదిరిగా బీసీ(బీ) జాబితాలో ఉన్న మమ్మల్ని బీసీ(ఏ)లోకి మార్చేవిధంగా చూడాలన్నారు. సంచార జాతులలో భాగమైన మమ్మల్ని మోస్ట్ బ్యాక్వర్డ్ క్యాస్ట్ కార్పొరేషన్ పరిధిలోకి తీసుకొచ్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని పరిటాల శ్రీరామ్ ను కోరారు. కళాకారుల సమస్యల పరిష్కరించడంతోపాటు తోలు బొమ్మలాట శిక్షణ కేంద్రాలను ప్రభుత్వ సహకారంతో నిష్ణాతులైన కళాకారులను నియమించి వారికి నెల వారి వేతనాలు ఇప్పించాలని కోరారు. తోలుబొమ్మలాట కళాకారుల పిల్లలచే శిక్షణతీసుకొనే పిల్లలకు స్టైఫండ్ రూపంలో ఉపాది కల్పించి శిక్షణ శిబిరాలను నిర్వహించుకొనేందుకు ఆయా ప్రాంతాలలో కళామందిరాలను ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా తోలుబొమ్మలాట అంతరించపోకుండా ఉంటుందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాల్లో ఉచితంగా కళాకారులకు కళా ప్రదర్శనలు ప్రదర్శించే అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పరిటాల శ్రీరామ ను కోరారు. అదేవిధంగా తోలుబొమ్మలాట కళాకారులకు రూ. 10వేలు పింఛన్ ఇప్పించి అర్హులైన కళాకారులకు గుర్తింపు కార్డులు కూడా ఇప్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కళాకారులు కోరారు. దీనిపై పరిటాల శ్రీరామ్ స్పందిస్తూ కచ్చితంగా తోలుబొమ్మల కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కళ ద్వారా ఇప్పటికే జాతీయ స్థాయిలో ధర్మవరం కు గుర్తింపు వచ్చింది అన్నారు. తోలుబొమ్మలాట అన్నది అంతరించిపోకుండా కళాకారులు చేస్తున్న కృషి ఎనలేనిదని వారికి ప్రభుత్వం కచ్చితంగా అండగా ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.

# సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





**అంకుశం న్యూస్ అనంతపురం, ఫిబ్రవరి 10 :** శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం గుత్తి మండలం సేవాగఢ్ లోని సేవాలాల్ మహరాజ్ ఆలయం పక్కనున్న సమావేశ హాల్ లో ఈనెల 13, 14, 15వ తేదీలలో నిర్వహించే శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు పక్కాగా ఉండాలని, ఎంట్రీ మరియు ఎగ్జిట్ జాగ్రత్తగా చూసుకోవాలని, ఆర్డీఓ, డిఎస్పీ సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. శానిటేషన్ కోసం అవసరమైన సిబ్బందిని నియమించాలని, ఇబ్బంది లేకుండా శానిటేషన్ చేపట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ట్రస్ట్ వారితో సమన్వయం చేసుకుని తాగునీరు అందించాలన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసుకుని మానిటర్ చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని, జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం శ్రీ జగదాంబ మాత దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

- ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ అశ్విన్ మనిదీప్, గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్పి శ్రీనివాస్, శ్రీ సేవాలాల్ మహరాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు కేశవనాయక్, ట్రస్ట్ నుంచి అశ్వత్థనాయక్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, డీఎల్డిఓ విజయలక్ష్మి, సేవాగఢ్ సర్పంచ్ వెంకటేష్, గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, ఎక్సైజ్ ఎస్ఐ పి.గోపాల్ మరియు సిబ్బంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలకు వచ్చు అభివృద్ధి, ఆటంకాలపై అవగాహన కార్యక్రమం..

**- డిప్యూటీడిఎం అండ్ హెచ్. డాక్టర్. చెన్నారెడ్డి**






**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 10:** పట్టణంలోని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఇన్చార్జ్ డాక్టర్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఆర్ బి ఎస్ కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీల్ అధ్యక్షతన చిన్న పిల్లలలో వచ్చు అభివృద్ధి ఆటంకాలు గురించి, చిన్నపిల్లలపై లైంగిక దాడులు గూర్చి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ విజయ్ కుమార్, సైకియాట్రీ డిపార్ట్మెంట్ డాక్టర్ విష్ణు, డాక్టర్ ప్రేమ్ కుమార్ పాల్గొని పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ సోమశేఖర్, మలేరియా అసిస్టెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ సునీల్ మాట్లాడుతూ చిన్నపిల్లల లో వచ్చు అభివృద్ధి నిరోధకాల గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో డిస్టిక్ టి ఓ టి అయిన డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఆఫీసర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గర్భవతిగా ఉన్నప్పుడు నుండి కాన్పు వరకు ప్రభుత్వ పరంగా ఎలాంటి సేవలు అందుతాయో , పుట్టినప్పుడు నుంచి ఐదు సంవత్సరాలు వరకు చిన్నపిల్లలకు వచ్చే వ్యాధుల గురించి వాటి నివారణ గురించి తెలియజేశారు. గర్భవతిగా నమోదు చేయనప్పుడు ఇచ్చే ఎన్సీపీ కార్డు గురించి వివరంగా తెలియజేశారు. సైకియాట్రీ డిపార్ట్మెంట్ నుంచి వచ్చిన డాక్టర్స్ మాట్లాడుతూ సమాజంలో చిన్నపిల్లల పైన జరిగే లైంగిక దాడుల గురించి సవివరంగా తెలిపారు. ఈ కార్యక్రమమునకు ధర్మవరం రెవెన్యూ డివిజన్ లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు దర్శనమల, తాడిమర్రి, ముదిగుబ్బ ,బత్తలపల్లి, కనగానపల్లి , ఎన్ ఎస్ గేట్, రామగిరి ,పేరూరు నుండి వచ్చిన ఎం ఎల్ హెచ్ పి ఎస్ పాల్గొన్నారు.

# రైతులకు వేగవంతమైన, పేపర్‌లెస్ సేవలు

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**అంకుశం ప్రతినిధిఅమరావతి, ఫిబ్రవరి 10:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు వేగవంతమైన, పారదర్శకమైన మరియు పేపర్‌లెస్ సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన "మన మిత్ర" వాట్సాప్ ఆధారిత గవర్నెన్స్ ప్లాట్‌ఫారంలో ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు (ఏపీఎంఐపీ)ను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మరింత సులభమైన సేవలు అందుబాటులోకి వచ్చాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు తమ మొబైల్ ఫోన్ ద్వారా 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో "హాయ్" పంపి, ఉద్యానవన శాఖ (ఏపీఎంఐపీ)ను ఎంపిక చేసుకొని సబ్సిడీ కోసం నమోదు, దరఖాస్తు స్థితి తెలుసుకోవడం, గ్రీవెన్స్ నమోదు మరియు నాన్-సబ్సిడీ చెల్లింపులు వంటి కీలక సేవలను ఇంటి నుంచే పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. హార్టికల్చర్ శాఖలో రైతులకు అందుతున్న సేవలు మరింత సులభతరంగా మారాయని, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ సిస్టమ్‌లు, సోలార్ పంపులు వంటి ఇరిగేషన్ పరికరాలను ఆన్లైన్‌లో బుక్ చేసుకునే సౌకర్యంతో పాటు నగదు చెల్లింపులు కూడా సురక్షితంగా ఇంటి నుంచే చేయగల అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ డిజిటల్ సేవల వల్ల రైతుల సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని, పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. మన మిత్ర ప్లాట్‌ఫారం వినియోగం రైతుల్లో మరింత విస్తరించేలా విస్తృత ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు.

# త్వరలో ఎన్నికలపోరుకు సిద్ధమవనున్న ఏపీ గ్రామ పంచాయతీలు?

**- త్వరలో పల్లెటూర్లో మొదలు కానున్న పంచాయతీలు పోరు?**




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 10:** గ్రామ పంచాయతీల ఎన్నికలకు ఏపీ లో రంగం సిద్ధం అవుతోంది. పంచాయతీ సర్పంచ్లు,పాలకవర్గ సభ్యుల పదవీకాలం ఏప్రిల్ రెండో తేదీ నాటికి




ముగుస్తుండటంతో రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా పంచాయతీ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.గడువులోపు ఎన్నికలు నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. దీంతో అన్నీ సజావుగా సాగితే మార్చి చివరికి కానీ ఏప్రిల్ మొదటి వారంలో గాని పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండవచ్చని భావిస్తున్నారు. 2026 జనవరి 1 నాటికి జిల్లాలో ఓటర్ల జాబితా ఆధారంగా పంచాయతీల్లో ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.కాగా త్వరలో పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో గ్రామాల్లో ఇప్పటి నుండే రాజకీయ పార్టీల నాయకులు ఎవరిని పంచాయతీ బరిలో దింపాలి ఏ ఏ గ్రామం,ఏయే వార్డులు రిజర్వ్ కానున్నాయని తర్జన భర్జన పడుతున్నారు.అయితే స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ ప్రారంభమైంది.మార్చి 9న తుది జాబితా ప్రచురించనున్నారు.

## భూత వాహనంపై శ్రీ కామాక్షి సమేత సోమస్కందమూర్తి




**అంకుశం న్యూస్ తిరుపతి ఫిబ్రవరి 10:** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడవ రోజైన మంగళవారం ఉదయం శ్రీ సోమస్కందమూర్తి, కామాక్షి అమ్మవారి సమేతంగా భూత వాహనంపై అభయమిచ్చారు. భజనమండళ్ల కోలాటాలు,




భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. పూర్వం క్రూరభూతాలు ప్రజలను బాధిస్తున్న వేళ పరమశివుని బ్రహ్మదేవుడు ఆ భూతాల నుంచి లోకాలను కాపాడమని వేడుకున్నారు. ఈ కార్యానికి నిర్జన ప్రదేశాలైన శ్మశానాలను తన ఆస్థానాలుగా చేసుకున్నాడు శివుడు. భూతాలను వశీకరించి శ్మశానాలలో ఉంచి బ్రహ్మసృష్టిని రక్షిస్తున్నాడని, నాటి నుండి ల'ల'భూతపతిల'ల'గా కీర్తించే జీవులకు భయాలను తొలగించి శివుడు రక్షిస్తున్నాడని భక్తుల విశ్వాసం. అందుకు ప్రతీకగా లయకారుడు భూతవాహనంపై అభయమిచ్చారు. అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు. శ్రీ సోమస్కందమూర్తి, శ్రీకామాక్షి దేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేస్తారు. వాహనసేవలో ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, ఇతర అదికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.30 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల ఫిబ్రవరి 10:** హైదరాబాద్ కు చెందిన స్మార్ట్ సాఫ్ట్ వేర్ అండ్ మోహన్ ఇండస్ట్రీస్ ఎండీ యలమంచిలి మదన్మోహన్ రావు మంగళవారం టీటీడీకి రూ. 30 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. సదరు విరాళాన్ని శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు, ఇతర ట్రస్టులకు వినియోగించాలని దాత చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.కోటి విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల ఫిబ్రవరి 10:** హైదరాబాద్ కు చెందిన గుత్తా హర్షసాయి చౌదరి మంగళవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ. కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.

## పందలపాక గ్రామంలో ఘనంగా నిర్వహించిన శాంతి కళ్యాణానికి హాజరైన భక్తులు



**తూర్పుగోదావరి జిలా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 10:** బిక్కవోలు మండలంలోని పందలపాక గ్రామంలో వేలంపేట రామాలయం వద్ద ఘనంగా శాంతి కల్యాణం నిర్వహించారు. మంగళవారం ఆలయం పున: నిర్మాణం చేసిన ఆరవ వార్షికోత్సవం పురస్కరించుకొని ఈ కళ్యాణ నిర్వహించారు. ముందుగా అర్చకులు గరిమెళ్ళ సత్య ప్రకాష్ రావు (వెంకన్న పంతులు) ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేకమైన పూజలు, అభిషేకాలు చేశారు, గ్రామానికి చెందిన సబ్బరపు రామారావు కుమార్తె కొవ్వూరు గ్రామానికి చెందిన కొటాని సత్యనారాయణ, వెంకటలక్ష్మి దంపతులు కళ్యాణ కర్తగా వ్యవహరించారు. సీతారాములకు కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున భక్తులు వచ్చి సీతారాముల దర్శించుకున్నారు. అనంతరం అన్న సమారాధన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలోని నివాసంలో శివమాలదారులతో పూజా కార్యక్రమం

**- పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత, కుటుంబ సభ్యులు**

**- మారెమ్మ అమ్మవారి విగ్రహ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే సునీత**



**అంకుశం న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 10 :** రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల నివాసం శివ నామస్మరణతో మారుమ్రోగింది. సోమవారం రాత్రి ఎమ్మెల్యే



పరిటాల సునీత నివాసంలో శివ మాలదారులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో పాటు పరిటాల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. శివ మాలదారులు ఆ పరమశివున్ని కీర్తిస్తూ భజనలు చేశారు. అనంతరం వారికి అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. పవిత్రమైన మాఘమాసంలో తమ ఇంట శివ పూజ జరగడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. ఆ పరమశివుని ఆశీస్సులు రాప్తాడు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, ఈ ప్రాంతం పాడిపంటలతో సస్యశ్యామలం కావాలని ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం ఆమె నసనకోట పంచాయతీ కొత్తగేరి (ఎగువపల్లి)లో పర్యటించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో బుధవారం నుంచి జరగనున్న శ్రీ మారెమ్మదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉందని.. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు....

# టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలు సేకరణ

- శ్రీవారి సేవకులతో కలిసి అన్న ప్రసాదాలను వడ్డించిన చైర్మన్
- సదుపాయాలు అద్భుతంగా ఉన్నాయని చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపిన భక్తులు





**అంకుశం న్యూస్ తిరుమల ఫిబ్రవరి 10:** టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులతో మమేకమై టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై స్వయంగా అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం ఆయన తిరుమలలోని సుదర్శన్ సత్రాన్ని తనిఖీ చేసి గదుల్లో వాటర్ లీకేజీని అరికట్టాలని ఆదేశించారు. ఈ భవనాన్ని ఆధునీకరణ లేదా పునర్నిర్మాణం చేసే విధంగా అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ సత్రం వద్ద ఉన్న ఫుడ్ కౌంటర్ లో శ్రీవారి సేవకులతో కలిసి భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. అన్న ప్రసాదాల రుచి, నాణ్యత గురించి ఏవిధంగా ఉందని అడగ్గా భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన భక్తులతో కలిసి పక్కనే ఉన్న టీ దుకాణంలో టీ సేవించారు. అంతకుముందు చైర్మన్ తిరుమలలోని కాకులమానుతిప్ప వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఐఓసీఎల్ గ్యాస్ ప్లాంటును తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 5 నెలల ముందు తిరుమలలో ఐఓసీఎల్ ప్లాంటుకు శంకుస్థాపన చేశామని చెప్పారు. మార్చి నెలలో నిర్మాణం పూర్తి చేసి మే నెల నుండి ఈ ప్లాంటు ద్వారా కార్యాకలాపాలు ప్రారంభిస్తామని చెప్పారు. ప్లాంటును రోజుకు 40 టన్నుల బయో గ్యాస్ ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా టీటీడీకి సంవత్సరానికి 1.52 కోట్లు ఆదా అవుతుందని, అంతేకాకుండా చెత్తను పునర్వినియోగించడంతో తిరుమల డంపింగ్ యార్డులో చెత్త పేరుకుపోకుండా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు సోమన్నారాయణ, భాస్కర్, వీజీవోసురేంద్ర, హెల్త్ ఆఫీసర్మధుసూదన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆ బిడ్డల సామాజిక స్పృహకు, నైపుణ్యానికి పదును పెడుతున్నాం

- బీసీ గురుకులాల్లో బీసీ సంక్షేమ శాఖ వినూత్న కార్యక్రమం
- వ్యర్థాల నుంచి సంపద సృష్టిపై విద్యార్థులకు ప్రోత్సాహం

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ



**అంకుశం ప్రతినిధి అమరావతి : ఫిబ్రవరి 10:** చదువులోనూ, క్రీడల్లోనూ అత్యుత్తమ ప్రతిభ చూపుతూ, పర్యావరణ పరిరక్షణలోనూ మేము సైతమంటూ భాగస్వాములవ్వడమే కాకుండా ఇంటి ముందు, ఇంటి లోపల వాడి పారేసిన ప్లాస్టిక్, పాత ఇనుము, కలప, వస్త్రాలతో పునర్వినియోగ వస్తువులను తయారు చేసి వావ్ అని అనిపించుకుంటున్నారు బీసీ గురుకుల విద్యార్థులు. విద్యార్థులను పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులను చేయడంతో పాటు వారిలో సృజనాత్మకతను వెలికితీసే వినూత్న కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ శ్రీకారం చుట్టింది. మహాత్మా జ్యోతి రావు పూలే బీసీ గురుకుల పాఠశాలల్లో లభ్యమయ్యే వ్యర్థాలతో కళాకృతులను విద్యార్థులతో తయారు చేసేలా వ్యర్థాల నుంచి సంపద (ఔమ్ముశ్రీష్ట్ర వాబ్ శీట ఔుర్వ - ఔాఔ) కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలతో కళాకృతులు, పునర్వినియోగించుకునేలా వస్తువుల తయారీని ప్రోత్సహిస్తోంది. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన, ఐక్యత, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా వావ్ కార్యక్రమాన్ని రూపొందించింది. రాష్ట్ర వ్యాప్తంగా 109 మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలు ఉన్నాయి. బోధనలో, పరీక్షా ఫలితాల్లో బీసీ గురుకులాలు రాష్ట్రంలోని మిగిలిన ప్రభుత్వ విద్యా సంస్థల్లో కంటే అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నాయి. క్రీడల్లోనూ బీసీ గురుకుల విద్యార్థులు సత్తా చాటుతున్నారు. యోగాలో కూడా బీసీ గురుకుల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై సామాజిక స్పృహ కలిగించడమే కాకుండా వారి సృజనాత్మకతను వెలికితీయాలని బీసీ సంక్షేమ శాఖాధికారులు నిర్ణయించారు. అదే సమయంలో గురుకుల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా వ్యర్థాల నుంచి సంపదను వెలికితీసే (వావ్) కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గురుకుల పాఠశాలల్లో ఉండే చిక్కీల రేపర్లు, ప్లాస్టిక్, పాత ఇనుము, కలపతో వివిధ రకాల కళాకృతులు, నిచ్చెనలు, కబోర్డులు, బ్యాగ్ లు, ఎండిన పువ్వుల రెక్కలతో ధూప్ స్టిక్స్, పాత దుస్తులతో ఫ్లోర్ మ్యాట్స్ వంటి వస్తువులను తయారు చేస్తున్నారు.

**ఒక్కో స్కూల్ ఒక్కో ప్రొడెక్ట్**

వావ్ కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలతో చేసిన వస్తువులు ఆకర్షణీయంగా ఉండడమే కాకుండా పునర్వినియోగించేలా విద్యార్థులు తయారు చేస్తున్నారు. ఇలా ఒక్కో గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రత్యేకమైన వస్తువులు రూపొందించారు. ఎంజేపీ సింహాచలం పాఠశాల విద్యార్థులు ఎగ్ ట్రేస్, పాత బట్టలతో స్టడీ టేబుల్, కుర్చీలు తయారు చేశారు. పెనుకొండ ఎంజేపీ విద్యార్థులు ప్లాస్టిక్ బాటిళ్లు, మెటీరియల్ తో బర్డ్ ఫీడర్, పెద్దాపురం విద్యార్థులు కొబ్బరి వ్యర్థాలతో పెన్ స్టాండ్, కారాడ విద్యార్థులు చిక్కీ రేపర్లతో బ్యాగ్ లు, బాస్కెట్లు, కొత్తవలస విద్యార్థులు ప్లాస్టిక్ బాటిళ్లతో స్వాన్ మోడల్ గార్డెన్, లేపాక్షి విద్యార్థులు ప్లాస్టిక్, ఎలక్ట్రిక్ మెటీరియల్ తో షాండేలియర్ మోడల్ వంటి పునర్వినియోగ వస్తువులు రూపొందించారు.

**ఆకట్టుకున్న వాటర్ బాటిళ్లతో డ్రిప్ ఇరిగేషన్**

ప్లాస్టిక్ తో పర్యావరణ పరిరక్షణ ప్రమాదంలో పడింది. అదే ప్లాస్టిక్ ను వినియోగించి నీటిని పొదుపు చేసేలా, రైతులకు మేలు చేసేలా నార్పల విద్యార్థులు రూపొందించిన డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్ విశేషంగా ఆకట్టుకుంటోంది. వాడేసి పడేసిన వాటర్ బాటిళ్లను డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్ లో వినియోగించారు. మొక్కల పెంపకం సమయంలో గ్రిల్ ఏర్పాటు చేశారు. ఆ మొక్కకు ఆనుకుని ఓ కర్రకు మూడు వాటర్ బాటిళ్ల అడుగు భాగం తీసేసి, ఒకదానిపై ఒకటి అమర్చారు. ఆ బాటిళ్ల ద్వారా మొక్క మొదలులలో చుక్క చుక్క నీరు పడేలా ఈ సిస్టమ్ ను రూపొందించారు. వాటర్ బాటిళ్లతో తయారు చేసిన డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థతో నీరు ఆదా అవ్వడమే కాకుండా రైతుకు పెట్టుబడి భారం కూడా తగ్గనుంది.

# విజయవాడ మెచ్చే విధంగా సంప్రదాయ వధూ-వరుల జ్యువెలరీ ఎక్స్ పో





- కేశినేని జానకి లక్ష్మీ
- వసుంధర డైమండ్ రూఫ్ ఎక్స్ పో ను ప్రారంభించిన ఎంపీ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ

**అంకుశం న్యూస్ విజయవాడ ఫిబ్రవరి 10:** విజయవాడనగరంలో లెమన్ ట్రీ ప్రీమియర్ హోటల్ లో మంగళవారం వసుంధర డైమండ్ రూఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంప్రదాయ వధూవరుల జ్యువెలరీ ఎక్స్ పో ను ముఖ్యఅతిథులుగా హాజరైన విజయవాడ ఎంపీ సతీమణి కేశినేని జానకీ లక్ష్మి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సతీమణి బొండా సుజాత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి చైర్మన్ పీతల సుజాత లతో కలిసి జ్యోతి ప్రజ్వాలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఎక్స్ పో నిర్వహకులు ఈ ముగ్గురికి ఘన స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అనంతరం ప్రత్యేక డిజైన్లతో ఆకర్షణీయంగా తయారు చేసిన వివిధ రకాల బంగారు ఆభరణాలను, వజ్రాభరణాలను వారు ఆసక్తి గా తిలకించారు. నిర్వహకులు ఆ అభరణాల ప్రత్యేకతను వివరించారు.

ఈ సందర్భంగా కేశినేని జానకీలక్ష్మీ మాట్లాడుతూ మహిళలకు బంగారు ఆభరణాలంటే ఎప్పుడూ ప్రత్యేకమైన ఇష్టం ఉంటుందన్నారు. కస్టమర్ల కు ఒకేచోట విభిన్న కలెక్షన్లను అందుబాటులో ఉండేలా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన నిర్వహకులకి అభినందనలు తెలిపారు. తనని ఈ కార్యక్రమానికి ఆహ్వానించటం చాలా సంతోషంగా వుందన్నారు. అమెరికాలో వసుంధర జ్యువెలరీ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను కూడా సందర్శించటం జరిగిందన్నారు. గత 29 ఏళ్లుగా వసుంధర వారు మంచి నాణ్యత గల నగల తయారీలో విశేష అనుభవంతో ప్రజల ఆదరణ పొందుతున్నారని.... ఇక్కడ ప్రదర్శించిన అన్ని నగలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. అలాగే తనకి వ్యక్తిగతంగా ట్రెడిషనల్ నగలంటే చాలా ఇష్టమని తెలిపారు. ప్రస్తుతం తగ్గిపోతున్న సంప్రదాయ పద్ధతుల్లో ఉన్న నగల తయారీని వసుంధర వారు కొనసాగించడం అభినందనీయమన్నారు.. తెలంగాణలోని సాధారణ మహిళలు ధరించే సంప్రదాయ నగలు, పూసల గొలుసు వంటి ఆభరణాలను కూడా ఇక్కడ అందుబాటులో వుండటం చాలా ఆనందంగా వుందన్నారు.

## అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా బిజెపి ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల భేటీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 10:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనా చౌదరి నివాసం వద్ద రేపటి నుండి అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా చర్చించవలసిన వివిధ అంశములు గురించి చర్చ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ తో పాటుగా వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్,బిజెపి శాసనసభ నేత,విశాఖపట్నం నార్త్ శాసనసభ్యులు పెన్మత్స విష్ణుకుమార్ రాజు,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,ఆదోని శాసనసభ్యులు డా.పార్థసారధి, విజయవాడ వెస్ట్ శాసనసభ్యులు సుజనా చౌదరి,కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్,ఎచ్చెర్ల శాసనసభ్యులు ఈశ్వరరావు,ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, పోతుల సునీత పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్‌కు రూ.1665 కోట నిధులు, 22 ప్రాసెసింగ్ యూనిట్లు

- కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ వెల్లడిలి
- ఆత్మనిర్భరత మిషన్ లక్ష్యాల ఫలితాల పై ప్రశ్నించిన ఎంపీ కేశినేని శివనాథ్



**అంకుశం ప్రతినిధి విజయవాడ ఫిబ్రవరి 10:** దేశంలో పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచి స్వయం సమృద్ధి సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భర్త మిషన్' ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గణనీయమైన లబ్ధి చేకూరనుంది. ఈ మిషన్ కింద ఆంధ్రప్రదేశ్‌కు 22 పప్పుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు చేయగా, 2025-26 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం వాటాగా రూ.1665.13 లక్షల నిధులు కేటాయించబడినట్లు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ వెల్లడించారు. లోక్ సభలో మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ పప్పుధాన్యాలలో ఆత్మనిర్భరత మిషన్ లక్ష్యాల ఫలితాల పై కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖను ప్రశ్నించగా, ఆ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ లిఖిత పూర్వకంగా బదులు ఇచ్చారు.

2025-26 నుంచి 2030-31 వరకు ఆరు సంవత్సరాల కాలానికి అమలయ్యే ఈ మిషన్‌కు కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.11,440 కోట్ల వ్యయంతో రూపకల్పన చేయగా, ఈ మిషన్ ఆంధ్రప్రదేశ్ సహా దేశంలోని 28 రాష్ట్రాల్లో అమలులో ఉందని వివరించారు. .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కింద 1560 బ్లాక్ డెమోన్స్ట్రేషన్లు, 1448 శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనుండగా, వీటి కోసం మొత్తం రూ.130.32 లక్షల ఆర్థిక కేటాయింపు జరిగిందన్నారు.

అలాగే ఈ మిషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో 18,720 మంది రైతులు క్లస్టర్ డెమోన్స్ట్రేషన్ల ద్వారా, 43,440 మంది రైతులు శిక్షణ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందటంతో పాటు, రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, నాణ్యమైన విత్తనాలు, మార్కెట్ భరోసా లభించనుందన్నారు.

## ఆ ఇద్దరు మహానుభావుల త్యాగఫలమే జిబిఆర్ విద్యాలయం

- అమ్మిరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించిన పురప్రముఖులు



**- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ ప్రతినిధి .శ్రీనివాసరెడ్డి:** ఆ ఇద్దరు మహానుభావులు పడాల అమ్మిరెడ్డి, గొలుగూరి బాపిరాజు త్యాగ ఫలితమే నేటి జిబిఆర్ విద్యాసంస్థల ఏర్పాటుకు కారణమని,కీర్తిశేషులు పడాల అమ్మిరెడ్డి కళాశాల ఏర్పాటుకు ఎంతో త్యాగం చేశారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కొనియాడారు. సోమవారం జిబిఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే పడాల అమ్మిరెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే నల్లమిల్లి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ స్త్రీ విద్యను ప్రోత్సహించేందుకు కీర్తిశేషులు గొలుగూరి బాపిరాజు కళాశాల ఏర్పాటుకు తలపెట్టడం అటువంటి పరిస్థితుల్లో అనుమతి రావడం కష్టమైన పరిస్థితుల్లో పడాల అమ్మిరెడ్డి తమ వ్యక్తిత్వాన్ని సైతం పక్కనపెట్టి జనతా పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మారి కళాశాల స్థాపనకు కృషి చేయడం జరిగిందని తెలిపారు.ఇంకా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కళాశాల కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, రాష్ట్ర సర్పంచుల సమైక్య మాజీ అధ్యక్షులు పడాల వెంకట రామారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), తేతలి నారాయణరెడ్డి, మామిడిశెట్టి శ్రీను, షేక్ దరియా, మాజీ వైస్ ఎంపీపీ మల్లిడి శ్రీనివాసరెడ్డి, వెంకన్న బాబు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన నివాసశీ!

- పరిశీలించిన మంత్రి కార్యాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు
- అగ్ని ప్రమాద బాధితురాలికి బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ
- బాధిత కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటాం హరీష్ బాబు



**అంకుశం న్యూస్ ధర్మవరం, ఫిబ్రవరి 10:** ధర్మవరం పట్టణం తిక్క స్వామి నగర్‌కు చెందిన తాడిపత్రి వెంకటలక్ష్మి నివాసం మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లింది, ఈ ఘటనలో ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, ఫర్నిచర్, వంట సామగ్రి, నిత్యావసర వస్తువులు పూర్తిగా కాలిపోయి సుమారు లక్ష రూపాయలకు పైగా నష్టం జరిగినట్లు బాధితురాలు వెంకటలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన విషయం తెలుసుకున్న మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తక్షణమే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులకు సమాచారం అందించి, ధర్మవరం ఎమ్మార్వో సురేష్, విద్యుత్ శాఖ ఏ.డి. నరసింహారెడ్డి లతో కలిసి ఘటనపై సమగ్రంగా పర్యవేక్షణ చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ సాయం అందించాల్సిన అవసరాన్ని గుర్తించిన హరీష్ బాబు, వెంకటలక్ష్మికి 25 కిలోల బియ్యం, కంది పప్పు, నిత్యావసర సరుకులను అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, అలాగే ఈ ఘటనను రాష్ట్ర వైద్య & ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి దృష్టికి, అలాగే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హరీష్ బాబు హామీ ఇచ్చారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాము వెన్నంటి ఉంటామని, ప్రజల కష్టాల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివానగర్ సచివాలయ సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు రవీంద్ర, నరేష్, శంకర్, శిన, తులసి దాస్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పోస్టల్ ను ఆవిష్కరించిన మంత్రి సుభాష్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం మండలం కోటిపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 14 వ తేదీ నుంచి 15 వరకు జరుగునున్న మహా శివరాత్రికి సంబందించిన పోస్టర్ ను(గోడ పత్రిక) రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆవిష్కరించారు. శివరాత్రి సందర్భంగా కోటిపల్లి ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనాలు సక్రమంగా జరిగే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు సూచించారు. తొలుత ఆలయంలో శంఖం పూరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు రేవు శీను, మురళి, ఈవో జొన్నాడ భీమశంకరం, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.